# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 19.03.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,987.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:148

www.vishalabharati.com




# 9 నెలల నిరీక్షణకు తెర

- నేడు ఉదయం భూమి మీదకు సునీతా విలియమ్స్
- ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగనున్న వ్యోమనౌక
- నిన్న ఉదయం 10.35కు స్పేస్ ఎక్స్ డ్రాగన్‌లో తిరుగుప్రయాణం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఎనిమిది రోజుల మిషన్ కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లి.. వ్యోమనౌకలో సాంకేతిక సమస్యల కారణంగా 286 రోజులపాటు అక్కడే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ ఎట్టకేలకు మంగళవారం ఉదయం (భారత కాలమానం ప్రకారం) భూమ్మీదకు తిరుగు ప్రయాణమయ్యారు. వారి కోసం ప్రత్యేకంగా పంపిన స్పేస్ ఎక్స్ క్రూ9 డ్రాగన్ క్యాప్సూల్ మంగళవారం ఉదయం 10.35 గంటలకు ఐఎస్ఎస్ నుంచి విడిపోయి భూమి దిశగా పయనమైనట్టు నాసా వెల్లడించింది. అందులో సునీత, విల్‌మోర్‌తోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు అలెగ్జాండర్ గోర్బనోవ్ (రష్యా), నిక్ హేగ్ (అమెరికా)

..మిగతా 2 లో

# వర్గీకరణకు జై

## ఎస్సీ బిల్లుకు ఉభయసభల ఆమోదం

- 30 ఏళ్ల కల సాకారం
- 59 కులాలు.. 3 గ్రూపులుగా విభజన
- ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఎస్సీ వర్గీకరణతో ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం
- బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలియజేయడం హర్షణీయం
- వర్గీకరణ ఉద్యమంలో ఎందరో అమరులయ్యారు
- మృతి చెందినవారి కుటుంబాలను ఆదుకుంటాం
- జనాభా లెక్కలు పూర్తికాగానే రిజర్వేషన్ల పెంపు
- శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి



*రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) ఉప వర్గీకరణకు లైన్ క్లియర్ అయింది. దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అంతకు ముందు ఈ బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడారు.*


**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేపట్టనున్న జనగణన తర్వాత ఎస్సీల సంఖ్య ఆధారంగా వారి రిజర్వేషన్లను మరింత పెంచుతామని ప్రకటించారు. ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షణీయమన్నారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ దళితుల పక్షపాతి అని, రాజ్యాంగ రూపకల్పన కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు. అనేక మంది దళితులకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవులు ఇచ్చి పైకి తెచ్చిందని.. దళిత బిడ్డ మల్లికార్జున ఖర్గేకి పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చిందని పేర్కొన్నారు.

**అందరి అభీష్టం మేరకే..**

ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన మరుక్షణమే తమ ప్రభుత్వం స్పందించిందని సీఎం రేవంత్ చెప్పారు. "మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం వేశాం. వారి సూచన మేరకు

..మిగతా 2 లో



# ఎల్లుండి నుంచి టెన్త్ ఎగ్జామ్స్

- నిర్వహణకు ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ
- పరీక్ష పేపర్‌పై క్యూఆర్ కోడ్
- హాజరుకానున్న 5,09,403 మంది విద్యార్థులు
- ఉదయం 9.30 నుంచి మ. 12.30 వరకు పరీక్ష

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు ఎల్లుండి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 21న తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న ఈ పరీక్షలకు 5 లక్షల 9 వేల 403 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందుకోసం 2,650 పరీక్షా కేంద్రాలను బోర్డ్ ఆఫ్ సెకండరీ స్కూల్ ఏర్పాటు చేసింది. నిర్దేశించిన రోజున ఉదయం 9.30 గంటల నుంచి

..మిగతా 2 లో



# పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా

- భూ వివాదం కేసులో హైకోర్టు సంచలన తీర్పు
- రెండు బెంచ్‌ల వద్ద ఒకే కేసు పిటిషన్లు
- పాత కేసు గురించి చెప్పకపోవడంపై ఆగ్రహం
- న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారన్న న్యాయమూర్తి

2 లో

# యుద్ధప్రాతిపదికన దేవాదుల పనులు

- ఏడాదిన్నరలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- గత ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది
- ఫేజ్–3 ప్రారంభమైతే 60వేల ఎకరాల సాగునీరు
- ప్రాజెక్టు కింద పంటలను కాపాడతాం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో



# బీసీల మద్దతు లేకుంటే అధికారం కష్టమే

## మీ సహకారంతోనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం

- అందుకే మనసు పెట్టి న్యాయం చేసే ప్రయత్నం చేశా..
- చిత్తశుద్ధితో బీసీల గణన చేశాం.. దానిని చట్టం చేశాం..
- బీసీలు పొలిటికల్ ట్రాప్‌లో పడొద్దన్న సీఎం రేవంత్
- 10 లక్షల మందితో సభ పెట్టాలని సూచన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వెనుకబడిన వర్గాల ప్రజల మద్దతు లేకుండా తెలంగాణలో ఎవరూ అధికారంలో కొనసాగలేరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీల సహకారంతోనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని చెప్పారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో మనసు పెట్టి పనిచేశానని, పక్కాగా బీసీ జనా భా లెక్కలతో డాక్యుమెంట్ తయారు చేసి, చట్టం చేసి రక్షణ కల్పించామని వెల్లడించారు. బీసీ సంఘాలు

..మిగతా 2 లో

# ఓటర్ ఐడీతో ఆధార్ లింక్

- ఎన్నికల సంఘం కసరత్తు
- యూఐడీఏఐ సీఈవోతో కేంద్ర హోంశాఖ చర్చలు
- రాజ్యాంగం, సుప్రీం కోర్టు సూచనల మేరకే: ఈసీ




..మిగతా 2 లో

# బడ్జెట్ @ 3.08 లక్షల కోట్లు

- 6 గ్యారంటీలకు భారీగా నిధులు
- విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి ప్రయారిటీ
- 11.14 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి
- ఆదాయ వనరుల సమీకరణపై ప్రత్యేక దృష్టి
- ఉదయం 9 గంటలకు మంత్రివర్గ సమావేశం





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.3.08 లక్షల కోట్లుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఏడాది బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లు కాగా 5 శాతం పెంపుతో 3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ఉండనుంది. నేడు ఉదయం 11.14 గంటలకు అసెంబ్లీలో 202526 ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క. మండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఉదయం 9:30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్ లో కేబినెట్ బడ్జెట్ కు ఆమోదం తెలపనుంది. కాంగ్రెస్ సర్కార్ కు

..మిగతా 2 లో



# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు

- ఎల్బీనగర్ పీఎస్‌లో నమోదు
- మహిళా కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు
- హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత ఫిర్యాదు

2 లో

# బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ ఎంట్రీ

- పోలీసుల నుంచి వివరాలసేకరణ
- ప్రమోటర్ల సంపాదన, ఆదాయాలపై ఆరా
- మనీ ల్యాండరింగ్ వ్యవహారంపై ఫోకస్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

యూట్యూబర్లు, పలువురు ప్రముఖుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. వాళ్ల సంపాదన, ఆదాయాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన యూట్యూబర్ల వ్యవహారంపై ఆరా తీసిన ఈడీ.. వాళ్లకు జరిగిన చెల్లింపుల వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే నమోదైన

..మిగతా 3 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
19.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఎల్లుండి నుంచి టెన్త్ ఎగ్జామ్స్

తరువాయి భాగం:మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్‌ను అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పిల్లలు ఎలాంటి ఒత్తిడికి గురవ్వకుండా పరీక్షలు రాసేలా టీచర్లు, తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7 నుంచి 15 వరకు జరగనుంది. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పదో తరగతి ప్రశ్నపత్రంపై ఈసారి క్యూఆర్ కోడ్‌తోపాటు ఒక సీరియల్ నంబరును ప్రతీపేజీపైనా ముద్రిస్తున్నారు. ఎక్కడైనా ప్రశ్నపత్రం ముందే బయటకువస్తే వెంటనే గుర్తించడానికి ఇంటర్ తరహాలో ఈ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లపై ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు కృష్ణారావు మంగళవారం ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. హాల్‌టికెట్లను ఆయా పాఠశాలలకు పంపామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల విభాగం కార్యాలయంలో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేశామని.. 040 23230942 నంబరుకు ఫోన్ చేయవచ్చని వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి.

# బడ్జెట్ @ 3.08 లక్షల కోట్లు

తరువాయి భాగం

ఇది రెండో బడ్జెట్. పన్నేతర ఆదాయం, కేంద్రం నుంచి గ్రాంట్లు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఈ ఏడాది ఆదాయం లక్ష్యాల మేరకు రాలేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ ఎన్నికల కారణంగా 2024 ఫిబ్రవరిలో తొలుత ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను ఏప్రిల్, మే, జూన్ నెలల కోసం శాసనసభలో ప్రవేశపెట్టింది. మిగిలిన 9 నెలల కోసం 2024 జులై 25న పూర్తి పద్దును ప్రవేశపెట్టింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను తొలిసారి ఇప్పుడు ప్రవేశపెట్టబోతోంది. రాష్ట్ర ఆదాయంపై పూర్తి వాస్తవాలు తెలిశాయని, వాస్తవిక అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెడతామని ప్రభుత్వం చెపుతోంది.

**గ్యారంటీలకు నిధులు..**

గ్యారంటీ హామీల అమలు కింద ... వచ్చే ఏడాది రైతుభరోసాకు రూ.15 వేల కోట్లు, 9.69 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.37,274 కోట్లు కావాలని అధికారులు ప్రతిపాదించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు, కొత్తగా ప్రారంభించే నగరాభివృద్ధి పథకానికి రూ.4 వేల కోట్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.4 వేల కోట్లు, పేదల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత కరెంటుకు రూ.2 వేల కోట్లు అవసరమని సంబంధిత శాఖల నుంచి ప్రతిపాదనలు అందాయి. ఇవన్నీ గ్యారంటీ హామీల పద్దు కింద వస్తున్నందున భారీగా నిధులు కేటాయించే అవకాశాలున్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలు, ఆయా వర్గాల సంక్షేమ పథకాలకు ఈ ఏడాది రూ.63 వేల కోట్లు కేటాయించినందున వచ్చే ఏడాది అంతకంటే పెంచే అవకాశాలున్నాయి.

**ఆరోగ్య శాఖకు భారీగా నిధులు..**

కొత్తగా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ, మెట్రో రైలు విస్తరణ, ప్రాంతీయ వలయ రహదారి, దీనికి అనుసంధానంగా రేడియల్ రోడ్ల నిర్మాణం వంటివాటికి కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తోంది. ప్రధానంగా నీటిపారుదల, వ్యవసాయం, విద్య, రోడ్లుభవనాలు, గృహనిర్మాణం, ఇంధన శాఖలకు అత్యధికంగా నిధులు దక్కనున్నాయి. సాగునీటి పారుదల శాఖ రూ.26 వేల కోట్లు అడిగింది. విద్యాశాఖ రూ.30 వేల కోట్లు అడిగినట్లు సమాచారం. కొత్తగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలకే రూ.11 వేల కోట్లు అవసరమని అంచనా. వ్యవసాయానికి ఉచిత కరెంటు పథకానికి, కరెంటు ఛార్జీలు పెంచకుండా రాయితీ భరించేందుకు కలిపి రూ.21 వేల కోట్లు కావాలని రాష్ట్ర ఇంధనశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇవ్వగా దాదాపు రూ.18 వేల కోట్లు కేటాయించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ సారి కనీసం రూ.18 వేల కోట్ల వరకు మంజూరు చేయాలని అధికారులు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంపై ఇచ్చిన గ్యారంటీ హామీ అమలులో భాగంగా ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించే యోచనలో ఉంది. ఈ పథకానికి ఇప్పుడు ప్రతినెలా రూ.50 కోట్లు అందుతున్నాయి. వీటిని రూ.వంద కోట్లకు పెంచాలని వైద్యశాఖ కోరినట్లు తెలిసింది.

# వర్గీకరణకు జై



తరువాయి భాగం

జస్టిస్ షమీమ్ అక్తర్ సారథ్యంలో ఏకసభ్య కమిషన్ వేశాం. వర్గీకరణపై కమిషన్ విస్తృతంగా సమాచారం సేకరించింది. అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకుంది. 8,681 విజ్ఞప్తులను కూలంకషంగా పరిశీలించింది. 59 ఎస్సీ ఉప కులాలకు సంబంధించిన స్థితిగతులతో నివేదిక ఇచ్చింది. ఆ సిఫార్సులను మంత్రివర్గం యథాతథంగా ఆమోదించింది. 59 ఉపకులాలను మూడు కేటగిరీలు చేశాం. అత్యంత వెనుకబడిన 15 ఉప కులాలకు ఒక్క శాతం, మధ్యస్తంగా వెనుకబడిన 18 ఉప కులాలకు 9శాతం, గణనీయంగా లబ్ధి పొందిన 26 ఉప కులాలకు 5 శాతం మేర విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించాం..'' అని రేవంత్ తెలిపారు.

**ఆ దళిత కుటుంబాలకు సాయం**

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యమిస్తామని సీఎం తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.4 లక్షల సాయం అందించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు జనాభా లెక్కలే కీలమని చెప్పారు. 2026లో దేశవ్యాప్తంగా జనగణన చేపట్టే వీలుందని, అది పూర్తయిన తర్వాత రిజర్వేషన్లు మరింత పెంచుతామని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్నిపక్షాలకు రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు.

**2026 జనాభా లెక్కల అనంతరం రిజర్వేషన్ల పెంపు**

ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచాలని కాంగ్రెస్ సభ్యుడు వివేక్ వెంకటస్వామి కోరారని... దాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని సీఎం రేవంత్ తెలిపారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటే సహేతుక విధానం ఉండాలని... ప్రస్తుతం ప్రభుత్వం వద్ద 2011 జనాభా లెక్కల సమాచారం మాత్రమే ఉందని.. 2026లో కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలు చేపడుతుందన్నారు. అనంతరం దామాషా ప్రకారం మూడు గ్రూపులకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. చట్టపరంగా ఎలాంటి చిక్కులు లేకుండా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గతంలో ఏవైనా అన్యాయాలు జరిగినా సరిదిద్దుతామని.. ఇలాంటి విషయాల్లో ఎలాంటి భేషజాలకు పోకుండా ప్రతిపక్షాలను కలుపుకొని ముందుకెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలులోనూ పారదర్శకత పాటిస్తామని.. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా 51 శాతం మంది ఆమోదిస్తే ప్రజాస్వామ్యంలో సరిపోతుందన్నారు. కానీ, ఎస్సీ వర్గీకరణకు నూటికి నూరు శాతం మద్దతు పలికారని.. సభలో బీఆర్‌ఎస్, సీపీఐ, బీజేపీ, ఎంఐఎంతో పాటు సభ వెలుపల అనేక సంఘాలు ప్రభుత్వానికి మద్దతు పలికాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఇది చరిత్రాత్మక దినం: ఉత్తమ్**

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించుకున్న ఈ రోజు ఇది చరిత్రాత్మక దినంగా నిలిచిపోతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివర్ణించారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి శాసనసభ సమావేశంలో, పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్ని పార్టీలు, ప్రభుత్వాలు గొంతెత్తేవని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు ఉమ్మడి ఏపీలో, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలు మద్దతు ఇచ్చినా చట్టబద్ధత రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం రేవంత్ నాయకత్వంలో చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణను పూర్తి చేశామన్నారు. వర్గీకరణ కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి చైర్మన్‌గా వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎస్సీలకు 15శాతంగా ఉన్న రిజర్వేషన్లు త్వరలో పెరుగుతాయని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎస్సీ జనాభా దాదాపు 18శాతంగా ఉన్నట్టు వెల్లడైందని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ ఉండాలని కమిషన్ సిఫార్సు చేసిందని.. కానీ వర్గీకరణ ఫలాలు ఎస్సీల్లోని అన్ని కులాలకు దక్కాలన్న ఉద్దేశంతో దానిని మంత్రివర్గం ఆమోదించలేదని ఉత్తమ్ చెప్పారు.

# యుద్ధప్రాతిపదికన దేవాదుల పనులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఉమ్మడి వరంగల్‌లో దేవాదుల ప్రాజెక్టు కింద వేసిన పంటలు చేతికందే వరకు సాగునీటిని సరఫరా చేస్తామని..స్టాండింగ్ క్రాప్స్ లాస్ కాకుండా చూస్తామని రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎంత రాత్రయినా హసన్‌పర్తి మండలం దేవన్నపేటలో పంపుహౌస్‌లో ఉన్న 800 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసే పంప్ స్విచ్చాన్ చేశాకే హైదరాబాద్‌కు వెళతానని ఆయన స్పష్టం చేశారు.దేవాదుల ప్రాజెక్టు ప్రగతిపై చర్చ, అదనంగా పంప్‌లను ఆన్‌చేసి జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల చివరి ఆయకట్టుకు సాగునీటి విడుదల చేసేందుకు మంగళవారం సాయంత్రం ఆయన హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేటకు చేరుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కలెక్టర్ ప్రావీణ్య, ఇంజనీరింగ్ అధికారులతో ఈ సందర్భంగా ఉత్తమ్ దేవాదుల ప్రాజెక్టుపై సమీక్షించారు. అనంతరం మీడియాతో ఉత్తమ్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నాం అని చెప్పారు. రానున్న 18 20 నెలల్లో దేవాదుల ప్రాజెక్టు మూడో దశ పనులన్నింటినీ పూర్తి చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఏఐబీపీ పథకం కింద ఈ ప్రాజెక్టు ఉండటంతో పెండింగ్ నిధులను విడుదల చేయాలని ఇటీవల జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి కోరామన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించకపోవడంతోనే నిధులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రి ఇటీవల తనకు తెలిపారన్నారు.

# బీసీల మద్దతు లేకుంటే అధికారం కష్టమే

తరువాయి భాగం

పొలిటికల్ ట్రాప్‌లో పడి కులగణన విషయంలో విమర్శలు చేయవద్దన్నారు. బీసీ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందిన నేపథ్యంలో.. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో పలు బీసీ సంఘాలు ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. సీఎంను బీసీ సంఘాల నేతలు శాలు వాలతో సత్కరించారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు. ''మీరు నాకు అభినందనలు చెబుతున్నారు. ఈ అభినందనలన్నింటినీ మూటగట్టి తీసుకెళ్లి రాహుల్‌గాంధీకి ఇస్తా. భారత్‌జోడో యాత్ర సందర్భంగా కృష్ణా మండలం మీదుగా తెలంగాణలో ప్రవేశించినప్పటి నుంచి చార్మినార్ వరకు రాహుల్‌గాంధీ ఒకటే మాట చెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రాష్ట్రాలతోపాటు కేంద్రంలో అధికారంలోకి వస్తే జాతీ య స్థాయిలో కులగణన చేస్తామన్నారు. మీ సహకారంతోనే తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైంది. అందుకే బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో మనసు పెట్టి పని చేశా. కులగణన చేసేందుకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సబ్‌కమిటీ చైర్మన్‌గా నియమించాం. కొందరు దీన్ని కూడా తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లగలిగిన నిబద్ధత, అధికారులతో పని చేయించగలిగిన నైపుణ్యం ఉన్న నాయకుడు కనుకనే ఆయనకు బాధ్యత ఇచ్చాం. బీసీల జనాభాకు సంబంధించి ఏ పరీక్షకైనా, ఎలాంటి సూక్ టిసీలో అయినా నిలబడేలా పక్కా డాక్యుమెంట్ రూపొందించాం. దాన్ని లాకర్‌లో దాచిపెట్టదల్చుకోలేదు. డాక్యుమెంట్‌ను బిల్లు పెట్టి చట్టం చేశాం. అందుకే బీసీల కులగణన విషయంలో నేను చరిత్రలో ఉండిపోతా. దేశంలో ఏ రాష్ట్రంలో కులగణన జరిగినా తెలంగాణకు వచ్చి నేర్చుకుని పోవాలి. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసినప్పుడు కూడా ఇంతటి కీర్తిని ఊహించి ఉండరు. అదే తరహాలో తెలంగాణలో బీసీల గణన గురించి ఇప్పటికిప్పుడు చర్చ జరగకపోవచ్చుగానీ మున్ముందు మాత్రం తెలంగాణ గురించి చెప్పుకోవాల్సిందే.

# ఓటర్‌ఐడీతో ఆధార్ లింక్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ ఐడీకి ఆధార్ కార్డు అనుసంధానానికి సెంట్రల్ గవర్నమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం (మార్చి 18) కేంద్ర హోం కార్యదర్శి, శాసనసభ శాఖ కార్యదర్శి, ఆధార్ సీఈవో, యూఐడీఏఐ, ఈసీఐ సాంకేతిక నిపుణులతో సీఈసీ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని భారత ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి నిర్వాచన్ సదన్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఓటర్ ఐడీకి ఆధార్ లింక్ చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా.. ఓటర్ ఐడీకి ఆధార్ కార్డు అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో.. ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధాన ప్రక్రియను మొదలుపెట్టేందుకు ఈసీ సిద్ధమైంది. ఈ మేరకు మంగళవారం (మార్చి 18) కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఓటర్ ఐడీకి ఆధార్ లింక్ చేస్తామని తెలిపింది. యూఐడీఏఐ, ఈసీఐ సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతిక సంప్రదింపుల తర్వాత త్వరలోనే అనుసంధాన ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొంది. కాగా, దశాబ్ధాల కాలం నుంచి భారత దేశ రాజకీయాల్లో ప్రధాన సమస్య నకిలీ, బోగస్ ఓట్లు. ఈ సమస్యను అధిగమించేందుకు ఈసీ విశ్వ ప్రయత్నాలు చేసిన నకిలీ ఓట్లను పూర్తిగా అరికట్టలేకపోతుందని విమర్శలు ఉన్నాయి. ఒకే నెంబర్‌తో పదుల సంఖ్యలో ఓటర్ కార్డులు ఉన్నాయని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. గతేడాది జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నకిలీ ఓట్లతోనే బీజేపీ విజయం సాధించిందని కాంగ్రెస్, పలు పార్టీలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశాయి. ఈ క్రమంలో ఐటర్ ఐడీకి ఆధార్ కార్డు లింక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో నకిలీ, బోగస్ ఓట్లకు చెక్ పడొచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

- **ఎల్బీనగర్ పీఎస్‌లో నమోదు**
- **మహిళా కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు**
- **హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత ఫిర్యాదు**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మహిళా కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. సోమవారం డీసీపీ ఆఫీస్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కార్పొరేటర్లపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయగా.. ఫిర్యాదు అందడంతో ఎల్బీ నగర్ పోలీసులు కేసు ఫైల్ చేశారు.

ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలో ప్రొటోకాల్ రగడతో మొదలైన వివాదం.. చిలికి చిలికి గాలి వానగా మారింది. ఎమ్మెల్యే కొన్ని పనులకు శంకుస్థాపన చేయగా.. అవే పనులకు బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సోమవారం మళ్లీ శంకుస్థాపన చేశారు. దీంతో వివాదం మొదలైంది. ఎమ్మెల్యే చేశాక మళ్లీ ఎలా శంకుస్థాపన చేస్తారంటూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈలోపు పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను శాంతింపజేశారు. అయితే.. కాసేపటికే మరో చోటులో శంకుస్థాపనలు పనులు జరగ్గా.. ఈసారి బీఆర్‌ఎస్ నేతలు నిరసనకు దిగారు. దీంతో బీఆర్‌ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్‌కు తరలించారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. పీఎస్‌కు చేరుకుని వాళ్లను విడిపించారు. అరెస్ట్ సమయంలో కార్యకర్తలకు గాయాలు అయ్యాయని తెలుసుకుని పోలీసుల తీరుపై మండిపడ్డారు. వాళ్లను సరాసరి డీసీపీకి ఆఫీస్‌కు తీసుకెళ్లి ఉన్నతాధికారులకు జరిగింది వివరించారు. ఆపై బయటకు వచ్చి మాట్లాడిన ఆయన.. ఈ దాడుల వెనుక కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ ప్రమేయం ఉందని, కార్పొరేటర్ల మధ్య హనీమూన్ నడుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. హస్తినాపురం కార్పొరేటర్ సుజాత పేరును కూడా ప్రస్తావించారు. దీంతో.. వివాదం రాజుకుంది. సుధీర్ రెడ్డి వ్యాఖ్యలపై సుజాత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒకానొక తరుణంలో ఆమె తీవ్ర వ్యాఖ్యలే చేశారు. మరోవైపు.. సుజాత నాయక్‌కు మద్ధతుగా పలువురు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యేపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆయనపై ఫిర్యాదు అందడంతో.. Cr. No. 254/2025 U/s Sec. 3(2)(va), 3(1)(r)(w)(ii) SC/ST POA Act, 1989 & Sec. 79 BNS సెక్షన్ల కింద సుధీర్ రెడ్డిపై కేసు ఫైల్ అయ్యింది.

# 9 నెలల నిరీక్షణకు తెర

తరువాయి భాగం

కూడా ఉన్నారు. ఈ నౌక 17 గంటలపాటు ప్రయాణించి ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు దిగుతుందని నాసా వెల్లడించింది. దిగగానే నాసా రికవరీ బృందాలు అక్కడికి వెళ్లి వారిని వ్యోమనౌక నుంచి బయటకు తెచ్చి.. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించి వైద్యపరీక్షలు చేయనున్నట్టు తెలిపింది. దాదాపు 9 నెలలపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో, భార రహిత స్థితిలో ఉన్న నేపథ్యంలో సునీత, విల్‌మోర్ భూమ్మీదికి తిరిగి రాగానే మామూలుగా నడవలేరని నాసా మాజీ వ్యోమగామి లెరోయ్ చియావో వెల్లడించారు. రోదసిలో ఉన్నప్పుడు శరీరంలోని రక్తం, ఇతర స్రావాలన్నీ పైభాగంలో ఎక్కువగా చేరుతాయని.. దీనివల్ల భూమ్మీదికి వచ్చాక వారు నిలబడితే రక్తపోటు పడిపోయి, కళ్లు తిరిగి పడిపోతారని వివరించారు. ఈ నేపథ్యంలో.. వైద్యపరీక్షలు పూర్తయిన అనంతరం సునీతకు, విల్‌మోర్‌కు ఆరువారాల పాటు రీహ్యాబిలిటేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తారని, నడక, కండరాల బలోపేతానికి సంబంధించి శిక్షణ ఇస్తారని, పౌష్టికాహారం ఇస్తారని వైద్యనిపుణులు తెలిపారు.అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉంటే అక్కడి భారరహిత వాతావరణం వల్ల వ్యోమగాముల ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. వారి కండరాలు క్షీణిస్తాయి. రక్తనాళాలు సంకోచానికి గురవుతాయి. గుండె, మెదడు, రక్తప్రసరణ వ్యవస్థ ప్రభావితమవుతాయి. మెదడులో స్రావాలు పెరిగి.. వినికిడి శక్తి, చూపు మందగిస్తాయి. వ్యోమగాముల మెదడుపై ఒత్తిడి పెరిగి.. 'స్పేస్‌ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరోఆక్యులార్ సిండ్రోమ్ (శాన్స్)' బారిన పడే ప్రమాదం ఉంటుంది. సగటున నెలకు 1% చొప్పున వారి ఎముకల సాంద్రత తగ్గి చాలా బలహీనపడిపోతారు.

# పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



వాస్తవాలను తొక్కిపెట్టి అవసరాలకు అనుగుణంగా పిటిషన్‌లపై పిటిషన్‌లు వేస్తూ కోర్టులపై భారం మోపడమే కాక, విలువైన సమయాన్ని వృథా చేసిన హైదరాబాద్‌కు చెందిన వెంకటరామిరెడ్డి అనే వ్యక్తికి రూ.కోటి జరిమానా విధిస్తూ హైకోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ మొత్తాన్ని ఏప్రిల్ 10లోగా హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని, చెల్లించని పక్షంలో ఈ పిటిషన్‌ను తిరిగి బెంచ్ ముందుంచాలని జ్యుడిషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. రాష్ట్ర హైకోర్టు చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం ఇదే తొలిసారి. హైదరాబాద్ పరిధిలోని బండ్లగూడ మండలం కందికల్‌లో సర్వే నెంబర్ 310/1, 310/2లలో 9.11 ఎకరాల భూమి గ్రామంలో లేవని, ఆ గ్రామంలో 309/5తోనే సర్వే నెంబర్ ముగుస్తుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. తప్పుడు పత్రాలు సృష్టించి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తు న్నారని వివరించారు. ఈ భూమిపై గతంలోనే పిటిషనర్ తండ్రి హైకోర్టులో రెండు పిటిషన్లు వేశారని, వేర్వేరుగా దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఆయన విరమించుకున్నారని ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ పిటిషన్ల గురించి వెంకట్రామిరెడ్డి తన అఫిడవిట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కందికల్‌లో ఉన్న ప్రభుత్వ భూమిపై ఇప్పటికే యాజమాన్య హక్కులపై కేసులు నడుస్తున్నాయని, పాత పిటిషన్ల గురించి చెప్పకుండా వెంకట్రామిరెడ్డి కోర్టును తప్పుదోవ పట్టించారని ప్రభుత్వ న్యాయవాది వెల్లడించారు. ప్రభుత్వ న్యాయవాది వాదనతో కోర్టు ఏకీభ వించింది. కోర్టును తప్పుదోవ పట్టించడంతో పాటు విలువైన సమయాన్ని వృథా చేసినందుకు రూ.కోటి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశాలు జారీ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
19.03.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com



## మేడారం గ్రామం మహిళకి హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగం



**నేరేడుచర్ల, విశాలభారతి:**
ఉన్నత చదువులు చదివి, గృహిణిగా కొనసాగుతూ.. పోటీ పరీక్షలు రాసిన నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన మీసాల జానయ్య, వజ్రమ్మల కుమార్తె మీసాల ప్రియదర్శినికి హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగం వరించింది. సోమవారం తెలంగాణ ప్రభుత్వం విడు దల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఫలితాల్లో రాష్ట్ర 633 జోనల్ ర్యాంకు,ఎస్సీ మహిళా విభాగంలో మొదటి స్థానం సాధించి, బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన భర్త బచ్చలి వీరయ్య, తల్లిదండ్రుల సహకారంతో,పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించి నట్లు చెప్పారు. ఆమె ను పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.


# టెక్నాలజీ హాస్టల్‌లో ఊడిపడ్డ స్లాబ్ పెచ్చులు

- తప్పిన ప్రమాదం గాయపడ్డ స్టూడెంట్
- అధికారుల నిర్లక్ష్యంతో వరుసగా ఘటనలు
- ఓయూ ప్రధాన రహదారిపై విద్యార్థుల రాస్తారోకో

**విశాలభారతి, ఓయూ:**
ఉస్మానియా విశ్వవిద్యాలయం టెక్నాలజీ హాస్టల్ రూమ్ నెంబర్ 12 లో 4వ,సంవత్సరం విద్యార్థి, నవీన్ స్లాబ్ పెచ్చులు ఉడి పడి స్వల్పంగా వీపు గాయపడ్డారు.దీనితో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ వసథిగృహంలో అన్ని రూమ్స్ ఇలాగే స్లాబ్ పెచ్చులు ఉడి ప్రమాదంగా ఉన్నాయని విద్యార్థులు



కళాశాల పెద్దల దృష్టి కి తీసుకు వెళ్లారు. వారు యూనివర్సిటీ అధికారుల దృష్టి కి తీసుకు వెళ్లిన ఫలితం లేకపోయింది. దీనితో



ఎ నిమిషంలో ఎం జరుగుతుందో అంటు అక్కడ ఉంటున్న విద్యార్థులు భయభ్రాంతుల కు గురవుతున్నారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయం లో నవీన్ ప్రమాదం నుండి తృటిలో స్వల్ప గాయంతో బయట పడ్డారు.నోళ్లు తెరిచి ప్రమాదం గా ఉన్న హాస్టల్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు ప్రిన్సిపాల్ ప్రొ. రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. శ్రీను నాయక్ ,వార్డెన్ ,అధికారులు పరిశీలించారు. గాయపడ్డా విద్యార్థిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సాయంత్రం ఈ విషయాన్ని వారు ఓయూ ఉన్నత అధికారుల దృష్టి కి తీసుకు వెళ్లారు. గతంలో పలుమార్లు ఈ వసథిగృహన్ని పలుమార్లు మరమ్మతులు చేపట్టారు.కానీ నూతన వసథిగృహం నిర్మాణం చేయాలని విద్యార్థులు మంగళవారం సాయంత్రం ఓయూ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు.



## సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులు ప్రారంభం

**నేరేడుచర్ల, విశాలభారతి:**
రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి సహాయ సహకారాలతో, ఎంజీఎన్ఆర్జీఎస్ నిధులతో,నేరేడుచర్ల మండల పరిధిలోని సోమవారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రహీం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే రహీముద్దీన్,కృష్ణారావు , నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ , వెంకయ్య , చాంద్నియా , అజీద్ , మామిడి శ్రీను , గోపి , సైదులు , వెంకటేశ్వర్లు , విజయ్ , గఫర్ , నహీం , ఈశ్వర్ , వెంకన్న పాల్గొన్నారు.



## రైతులను కాపాడాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు

- బాధితులను ఓదార్చిన టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే బాస్కర్.

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో నష్టపోయిన రైతులు భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలను పరిశీలించిన టిఆర్ఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి పరిశీలన చేయడమైనది ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ. వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక ఆవేదనతో, రైతులు పురుగుల మందు పట్టుకొని దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను అవేర్నెస్ చేసి ప్రత్య మన్య య పంటలు సాగు చేసేటట్టు చేయలేకపోవడం. అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు చేయకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. అధికారులు యుద్ధ ప్రతిపాదికన గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 40000 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి మండల అధ్యక్షులు కొక్కు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, నష్టపోయిన రైతులు సిద్ధూరి మాధవరావు, వెల్తూరి స్వామి, కర్రె రాజు, రుద్రారపు బాపు, మేకల మల్లయ్య, రేణి కుంట్ల సాగర్, సోనబోయిన మునీందర్, తాళ్ల కుమార స్వామి, జూపాక యాకూబ్, బోడ సందీప్, బోడ వెంకన్న, కోదాటి దేవేందర్ రావు, లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం

- పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో
- సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలోకి ఇచ్చినటువంటి హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని అన్నారు. తాజాగా కామారెడ్డి డిక్లరేషన్ బిసి కులగణన హామీ ప్రకారం కులగణన చేపట్టిన అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించమని పేర్కొన్నారు. అనంతరం టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. బీసీలు అందరూ ఒకటే బీసీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ాల్గొన్నారు

## బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ ఎంట్రీ

తరువాయి భాగం
కేసుల ఆధారంగా 11 మంది వివరాలను ఈడీ తెప్పించుకున్నట్లు సమాచారం. మనీ లాండరింగ్, హవాలా రూపంలో నగదు చెల్లింపులు జరిగి ఉండొచ్చని ఈడీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది.
మరోవైపు బెట్టింగ్ యాప్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే 11 మందిపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన మరింత మందిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం విచారణకు హాజరుకావాలని కొందరికి నోటీసులు కూడా జారీ చేశారు. అయితే విచారణకు వాళ్లు కొంత గడువు కోరగా.. అందుకు పోలీసులు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో మరి కొందరికి నోటీసులు కూడా ఇచ్చే అవకాశం ఉంది.



## నిరసన కార్యక్రమాలను రద్దు చెయ్యడం దుర్మార్గపు చర్య

**పాలకీడు, విశాలభారతి:**
కాంగ్రెస్ పార్టీ ఓయూ నిరసన కార్యక్రమాల రద్దు చేయడం చాలా దుర్మార్గమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సతీష్ అన్నారు. మంగళవారం పోరాటాల పురిటి గడ్డ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అవిశేష సాధన చేసినటువంటి ఉస్మానియా గడ్డలో, కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలను రద్దు చేయడం చాలా దుర్మార్గం. దీనికి నిరసనగా మా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు పాలకీడు మండల కేంద్రం నుండి మేము హైదరాబాదుకు బయలుదేరుతుంటే,పోలీసులు మంగళవారం ఉదయం మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఇండ్లలోకి వచ్చి, ముందస్తు అరెస్టులు చేసి,మమ్ములను హైదరాబాద్ కు వెళ్లకుండా అడ్డుకోవడం చాలా దుర్మార్గం అని అన్నారు.ఈ అక్రమ అరెస్టులతో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల గొంతులు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. కార్యక్రమంలో హనుమంతు, వీరబాబు, నాగేశ్వరరావు, మురళి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల గొంతులు నొక్కే అప్రజాస్వామిక సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలి

- ఓయూ విద్యార్థి సంఘాలు జేఏసీ డిమాండ్

**విశాలభారతి,ఓయూ:**
ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన నియంతృత్వ సర్కులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా విద్యార్థి సంఘాల సమావేశం మంగళవారం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాభవిష్యత్ కార్యాచరణ పై ఈ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ బుదవారం ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10 గం "కు రాస్తారొక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ విద్యార్థి సంఘాలు,విద్యార్థులు ఆందోళనలు చేపడుతున్న విసి ,రిజిస్ట్రార్ స్పందించకపోవడం దుర్మార్గానని అన్నారు. ఈనెల 20న, ఓయూ పరిపాలన భవనం ముందు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ధర్నా కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్లు, పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజా పాలన చేపడతామని చెబుతూ ఒక వైపు యూనివర్సిటీలో ధర్నా,నిరసన తెలియజేయవద్దని చెప్పడం దేనికి నిదర్శనమని అన్నారు. ఈ ఐక్య కార్యచరణలో SFI రాష్ట్ర అధ్యక్షులు అర్.ఎల్.మూర్తి,AISF ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, అధ్యక్షులు లెనిన్,జర్జిరెడ్డి pdsu రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర్, కార్యదర్శి సుమంత్,BRSV రాష్ట్ర కార్యదర్శి అనిల్,జంగయ్య పెద్దమ్మ రమేష్ ముదిరాజ్ చటారి దశరథ్ ,MSF ఓయూ అధ్యక్షులు శేఖర్, ఆంజీ,MSF ఓయూ అధ్యక్షులు నాగరాజు, SSU నవీన్, TSU నల్లగొండ అంజి, ఎన్ ఎం శ్రీకాంత్, VJS మాసంపల్లి అరుణ్ కుమార్ తదితరులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలన

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం డివిజన్ లోని కమలా నగర్ కాలనీలో జరుగుతున్న వరద నిట్టి పైప్ లైన్ నిర్మాణ పనులు మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాలనీవాసులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ఏలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని, అదేవిధంగా అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఏ ఇ హేము నాయక్ కి కార్పొరేటర్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , కాలనీ అధ్యక్షులు TV రావు , ప్రధాన కార్యదర్శి సుబ్బారావు , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సంగ్రం, దివాకర్ , మల్లికార్జున్, మరియు బీజేపీ నాయకులు ఎర్ర శ్రీకాంత్ ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలి

- ఆర్డిఓ ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా.
- అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం అందజేత

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**
అనాజ్ పూర్ గ్రామంలో సర్వే నెంబర్ 274,275,276,277,278,281లో125 మంది రైతులకు పట్టాపాస్ బుక్కులు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి ఆర్డీవో అనంతరెడ్డికి వినతి పత్రం అందజేశారు.1991లో అర్హులైన పేదలకు ఒక ఎకరం చొప్పున సీలింగ్ పట్టాలు పాస్ బుక్కులు అప్పటి ప్రభుత్వం ఇచ్చింది, తెలంగాణ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత తెలంగాణ పాస్ బుక్కులు ఇవ్వకపోగా ఆన్లైన్ తీసివేసి నారు, అప్పటినుండి అధికారుల చుట్టూ తిరిగి రైతులందరికీ పాస్ బుక్కులు ఇచ్చి రైతు భరోసా, రైతు భూమా ఇవ్వాలని, విన్నవించుకున్నప్పటికీ ఏ టువంటి ఫలితం లేకపోవడంతో, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ, ఆనాటి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన అర్హులైన పేదలకు పట్టా పాస్ బుక్కులు ఇచ్చింది, తెలంగాణ ప్రభుత్వం కొత్త పాస్ బుక్కులు ఇవ్వకుండా, ఆ భూమిని పేదల నుంచి గుంజుకుని బడా బాబులకు కట్ట పెట్టాలని చూసింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే అసైయండి, పొరం బోకు, సీలింగ్ భూములకు పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, అధికారులకు వచ్చిన తర్వాత ఆ మాట మర్చిపోయి, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల నుండి ఈ భూములను గుంజుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పల్ని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఈ భూమిని నమ్ముకుని జీవిస్తున్న పేదలకు పట్టా పాస్బుక్కులు ఇచ్చి రైతు భరోసా రైతు బీమా ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ డిమాండ్ చేశారు. ఇవ్వని యెడల పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వర్కల ముత్యాలు, కావాలి జంగయ్య, మహేశ్వరం లింగస్వామి, రైతులు బిక్షపతి గౌడ్ మహేష్ గౌడ్,, రాములు, మహేష్, యాదయ్య, రంగయ్య, రవికుమార్, పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
19.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- దబ్బటి శేఖర్ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు



**చౌటుప్పల్, విశాలభారతి:** సమాచార హక్కు రక్షణ చట్టం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్చి 21 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తల్లిదండ్రులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెట్టిన ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎవరికి ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక అయోమయంలో ఉంటారని, కావున ఎవరైనా పాఠశాల యాజమాన్యం మిమ్మల్ని హాల్ టికెట్ విషయంలో ఇబ్బంది పెడితే వెంటనే మండల విద్యాశాఖ అధికారికి , జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని అయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డికి అభినందనలు



**డోర్నకల్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి, మున్సిపల్ కేంద్రంలోని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున మరిపెడ మున్సిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి, నాలుగో వార్డులో వీధి లైట్స్ వెలగడం లేదు అని చెప్పడంతో వెంటనే స్పందించిన మరిపెడ మున్సిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి, నాలుగో వార్డులో వీధి లైట్స్ పెట్టించడం జరిగింది. నాలుగో వార్డ్ లో ప్రజలు మరిపెడ మున్సిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి, ని మున్సిపల్ సిబ్బందిని అభినందించారు.

# మిలర్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలి



**కోదాడ, విశాలభారతి:** వరి కోతలు మొదలయ్యాయి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మిలర్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మంగళవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందించి మాట్లాడుతూ రైస్ మిలర్లు, కమీషన్ ఏజెంట్లు మద్దతు ధర చెల్లించకుండా తరుగు పేరుతో తూకాన్ని తగ్గిస్తూ రైతాంగాన్ని దోపిడీ చేస్తున్న తీరును వివరించారు. ఈ దోపిడీని అరికట్టాలంటే తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధుల సమక్షంలో రైస్ మిలర్స్ అసోసియేషన్, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులతో ఆర్డీవో ఒక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించాలని కోరారు. అలా చేయని పక్షంలో మిలర్ల దోపిడీకి గురై అమాయక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.



# హైపవర్ వేతనాల అమలు నిర్ణయం తీసుకోవాలి

**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు ఏరియా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు చలిచాలని జీతాలతో కుటుంబ పోషణ మధ్య కొట్టుమిట్టాడుతున్నారని , హైపవర్ వేతనాలు చెల్లంచేలా బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం చేయాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ తెలంగాణ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. పివీ కాలనిలోని కెయల్ మహేంద్ర భవన్ ఏఐటీయూసీ ఆఫిసులో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తగుచర్యలు తీసుకోవాలని మజ్జిక, ఒఆర్ యస్ ప్యాకేట్స్ అందించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కాంట్రాక్టర్ల ఆర్థిక దోపిడీని అరి కట్టేందుకు ఆనాడు బ్యాంకుల ద్వారా జీతాలు ఇప్పించి సి యం పి యఫ్ వైద్యం అందించాలని పోరాటం చేసి సాధించమని అన్నారు. సీఎంపిఎఫ్ లెక్కల వివరాలు పూర్తిగా తెలియడం లేదని పూర్తి వివరాలతో కూడిన సియంపియఫ్ లెక్కల పాస్ బుక్ లు కాంటాక్ట్ కార్మికులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు ఏఐటీయూసీ చేసిందని లాభాల్లో నుండి ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీదే అని అన్నారు. కార్యక్రమంలో ఆఫీస్ బెరర్ శనిగరపు కుమారస్వామి, స్టోర్స్ సివిల్ పిట్ సెక్రెటరీలు శరత్ శివ ,మరియు రాజెందర్, సమ్మయ్య, వీరబాబు, దుర్గారావు ,శ్రీను, రామకృష్ణ, ఆదాము సీతారాములు, ఉపేంద్ర ,ఈశ్వరి ,అలవేలు, భాష ,శ్రీవాణి ,ఇమామి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ఆన్ రికార్డ్ సుప్రీమ్ కోర్టు ఆఫ్ ఇండియా " ఎఓఆర్ గా దేవ్..

- తొలి ప్రయత్నం, పిన్న వయసులోనే ఎఓఆర్ గా ఎంపిక



**విశాలభారతి,ఓయూ:** వారికి కుటుంబం ఎలాంటి న్యాయ విద్యాకు సంబంధం లేదు. కానీ తొలి ప్రయత్నం లోనే శభాష్ అని పించుకున్నారు. ఓయూ పూర్వ న్యాయ కళాశాల విద్యార్థి దేవ్ ఏర్పుల.. ఓయూ న్యాయ కళాశాల లో ఎల్ ఎల్ బి ( 2012 2017 ), ఎల్ ఎల్ యం ( 2017 2019 ), పూర్తి చేశారు. ఇటీవలే వెలువడిన ప్రతిష్టాత్మక "అడ్వకేట్ ఆన్ రికార్డ్ సుప్రీమ్ కోర్టు ఆఫ్ ఇండియా " ( ఏ ఓ ఆర్ ) ,అర్హత పరీక్ష లో ఎంపిక ఐయ్యారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఏర్పుల దేవ్. దేశంలో అతి పిన్న వయస్సులోనే న్యాయ వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎఓఆర్ గా ఎంపిక వారిలో ఒకరు. దీనితో దేవ్ ను ఢిల్లీలో సుప్రీంకోర్టు అడ్వాకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ వారు, తెలంగాణ హై కోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్, ఓయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ లు వేరు వేరుగా ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కుల సంరక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎ ఐ ) ,లో న్యాయ పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. దేవ్ తల్లిదండ్రులు చందర్ , లక్ష్మి అయిన మిత్రులు లా కళాశాల ప్రిన్సిపాల్, ప్రొపెసర్స్ ,సహా విద్యార్థులు దేవ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రశంసించారు.



# మల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రతిపాదిత పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్

**నాచారం,విశాలభారతి:** మల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి ఎల్ బి నగర్, ఈస్ట్ జోన్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా 48లక్షల రూపాయలతో, ఎఫ్ సి ఐ రోడ్, గుల్ మోహర్ గార్డెన్ జి బ్లాక్ రోడ్డులో స్టార్మ్ వాటర్ డ్రైన్, రిస్టోరేషన్ పనులు మరియు 50 లక్షల రూపాయలతో ఓల్డ్ మల్లాపూర్ లో ప్రతిపాదిత సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఇంజనీరింగ్ అధికారులు ఈఎ నాగేందర్, డి ఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, భిక్షపతి, స్థానికులు తండా వాసుగౌడ్, ఫైళ్ల ప్రవీణ్, ఉస్మాన్, కుమార్ యాదవ్, ఫాతిమా రెడ్డి, దుర్గాప్రసాద్, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు



# మూడవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు

**మణుగూరు, విశాలభారతి:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మూడో రోజు దీక్షలను సామాజిక కార్యకర్త కర్నే రవి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్లు లో వర్గీకరణ వర్తింపజేసేలా అమలు చేయాలని ఆర్డినెన్స్ జారి చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మండల ఇన్చార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ, మండల అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు మాదిగ, ఉసికల కొండయ్య మాదిగ, కుమారస్వామి, పోడుతూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులను ప్రారంభం

- ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,విశాలభారతి:** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. హబ్సిగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 1 లో 28 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభికం

**డోర్నకల్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ,రాజీవ్ యువ వికాస్ పథకాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించినందుకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా తెలంగాణ రాష్ట్ర సీఎం, అనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు , మరిపెడ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, జిల్లా మైనార్టీ నాయకులు అప్సర్, గుగులోతు రవి, గంధసిరి బిక్షపతి గౌడ్ ,అల్వాల ఉపేందర్, తదితరులు పాలాభిషేకం చేశారు

# స్థానిక ఎన్నికల్లో భాజాపా జయభేరి తథ్యం

- పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి, విశాలభారతి:** ఖాన్ గ్రేస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన భాజాపా విజయభేరి తధ్యమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ టెలికాం బోర్డు మెంబర్ పోకల వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 వాగ్దానాలు 424 మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన దుష్ట ఖాన్ గ్రేస్ ప్రభుత్వం నయవంచన పాలనకు తెరతీసిందన్నారు. హామీల అమలులో నాటి మాయల మరాఠీ పాలనను మైమరిపిస్తుందన్నారు. సన్న వడ్లకు బోగస్ పేరుతో రైతులను నట్టేట ముంచిన ఈ ప్రభుత్వానికి రాబోయే ఎలక్షన్ లో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమైందన్నారు. నరేంద్ర మోడీ సారాధ్యంలోని భాజాపా ప్రభుత్వం పల్లె పల్లె నా పరిడవింప చేస్తున్న అభివృద్ధికి దాసోహం అంటున్న జనాలు నీరాజనాలు పలుకుతూ స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు.*ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనంత గురువయ్య, జిల్లా నాయకులు మలికంటి శ్రీనివాస్ లు ఉన్నారు.

# ఓయూలో విద్యార్థుల హక్కులను హరిస్తున్న అధికారులు

- చెరకు శివకుమార్ గౌడ్ విద్యార్థి నాయకులు




**చౌటుప్పల్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు,నిరసన కార్యక్రమాలు నిషేధిస్తూ ఓయూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్న విద్యార్థి నాయకులు చెరుకు శివకుమార్ గౌడ్ మంగళవారం నాడు అయన పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్న పాలన వ్యవస్థలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ ప్రథమ ప్రతి పక్షంగా వ్యవహరిస్తూ, ప్రజా గొంతుక గా ప్రజల వాదన వినిపించిందని ఇప్పుడు ధర్నాలు, నిరసనలు చెయ్యొద్దని నిషేదిస్తే ప్రభుత్వాలు విచ్చలవిడిగా వ్యవహరిస్తాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు, అధికారులు తమ విధులను సరిగ్గా వ్యవహరిస్తే ధర్నాలు చేసే పరిస్థితి ఎందుకోస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి దేశానికి దిక్సూచి ఐన ఓయూలో అధికారులు ఆంక్షలు విధిస్తూ, విద్యార్థుల హక్కులని హరిస్తూ అప్రజాస్వామిక వాతావరణం తీసుకోస్తున్నారని దీని వల్ల ప్రభుత్వానికే నష్టం అని ఓయూ అధికారులు వెంటనే సర్కులర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
19.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సువెన్ సేవలు అభినందనీయం

- **మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్**

**సూర్యాపేట,విశాలభారతి:**
పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టై, బెల్టు, షూ లు సువేన్ ఫార్మసిటికల్ వారు అందించడం అభినందనీయం అని సూర్యాపేట మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం లోని మల్లు వెంకట నరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 65 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, టై, బెల్ట్ లు సువెన్ ఫార్మసిటికల్ వారి సహకారంతో అక్షర పౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లు వెంకట నరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు కోసం ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం తీవ్ర కృషి చేస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరగాని యాకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాయినిగూడెం మాజీ సర్పంచ్ సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సువెన్ ఫార్మసిటికల్ బాధ్యులు రమేష్, పిఎస్ఎన్ఆర్ మూర్తి, బగ్గ వెంకటరమణ, దుస్స సైదులు, విద్యా కమిటీ చైర్మన్ ఎల్గూరి వినోద, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,గ్రామస్తులు మేకన బోయిన శేఖర్, వెలగబోయిన మధు యాదవ్, గుర్రం వెంకట రెడ్డి, మందడి రామ్ రెడ్డి, మేకన బోయిన సైదమ్మ,కామల్ల లింగయ్య, నల్ల మేకల అంజయ్య, నారాయణ వీరారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు



**నూతనకల్, విశాలభారతి:**
నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధి మిర్యాల గ్రామంలో సోమవారం జరిగిన హత్యకు సంబంధించి సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ ఐపిఎస్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నేరానికి పాల్పడ్డ వారిని త్వరగా పట్టుకుని రిమాండ్ కు పంపించాలని, కేసును అన్ని కోణాల్లో నాణ్యమైన దర్యాప్తు చేయాలని సంభందిత పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని రకాల ఆధారాలను సేకరించాలని సూచించారు. కేసు దర్యాప్తులో నిపుణుల అభిప్రాయం తీసుకోవాలి అన్నారు.

# ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలి

**తొర్రూరు, విశాలభారతి:**
రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుంటే పోరాటాలు తప్పవని మహబూబాబాద్ జిల్లా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాలేనందున ఉద్యోగులకు డిఏలు, పిఆర్సి ఇవ్వలేమని అనడం సమంజసం కాదన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిపడిన నాలుగు వాయిదాల డీఏలను, జూలై 2023 నుండి





అమలు చేయాల్సిన పి ఆర్ సి ని అడగొద్దని, అవి కావాలంటే నెల నెల జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను, లేదా వారు దాచుకున్న సొమ్మును తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల సమయం ఇచ్చామని, ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ఇదే ధోరణి కొనసాగిస్తే తీవ్ర అసంతృప్తికి లోనై అది ఆందోళనలకు. పోరాటాలకు దారితీస్తుందని హెచ్చరించారు. కావున ప్రభుత్వం వెంటనే పెండింగ్ డిఏ లను విడుదల చేసి, పి ఆర్ సి ని అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్ గౌడ్, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, సుధాకర్ రావు, రమేష్, వెంకన్న, పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరు తమ పరిసరాలను

# పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి**
- **ఎన్ ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం**

**సూర్యాపేట,విశాలభారతి:**
ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి తెలిపారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ సెల్ , ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని బస్టాండ్ లో మంగళవారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ లోని ప్లాస్టిక్ ను తొలగించడంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలలో పరిశుభ్రత పై చైతన్యం తీసుకురావచ్చు అని అన్నారు.అనారోగ్యానికి గురి చేసే ఎన్నో వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ సైదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సునీల్, మల్లేష్, శృతి, ప్రీతి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు



# కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

- **బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్**

**నూతనకల్ విశాలభారతి:**
ఈ నెల 20న బిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయంలని బిరస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకారామారావు హాజరుకానున్నారు. కావున మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు. మండల ,గ్రామ ముఖ్య నాయకులు హాజరు కావాలని, ఈ కార్యక్రమంలో ముందుగా నూతనకల్ మండల కేంద్రం నుండి బైక్ ర్యాలీ కలదు కావున అందరు సకాలంలో బైక్ ర్యాలీ లో పాల్గొనే విధంగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాడుదల లింగరాజు యాదవ్, కొంచర్ల బాబురావు, మొగుళ్ళ వెంకన్న ,రేసు వెంకటేశ్వర్లు, మహేశ్వరం మల్లికార్జున్, చక్రధరి మహేష్,వీరుయాదవ్,యాదగిరి,పాండు మల్లయ్య, అనిల్, సురేందర్, అశోక్, లింగయ్య, సుధాకర్, నాగరాజు పాల్గొన్నారు.

# హత్యకు గురైన మిర్యాల మాజీ సర్పంచ్ చక్రయ్య

- **పోలీసు పహారాలో మెంచు చక్రయ్య అంత్యక్రియలు**



**నూతనకల్, విశాలభారతి:**
కుటుంబ కలహాలు,పార్టీలో విభేదాలు, ఆధిపత్యపోరులో హత్యకు గురైన మిర్యాల మాజీ సర్పంచ్ అంత్యక్రియలు మంగళవారం పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించారు. సోమవారం వ్యవసాయ పనుల నిమిత్తం బావి దగ్గరికి వెళ్లిన చక్రయ్య పై ప్రత్యర్థులు దాడి చేయడంతో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ చక్రయ్య మృతి చెందిన సంఘటన విధితమే.కాగా చక్రయ్య మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో పోలీస్ బందోబస్తు,కార్యకర్తల, అభిమానుల నడుమ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పార్థివదేహాన్ని మండల కేంద్రం నుండి తరలిస్తుండగా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచాలు కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం చిన్ననెమిల ఎక్స్ రోడ్ వద్ద 365 జాతీయ రహదారిపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలని రాస్తారోకో చేపట్టారు. అనంతరం మిర్యాల గ్రామానికి చేరుకుని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.గ్రామస్తులు,పలు గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానుల దర్శన అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ బందోబస్తులో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ జనార్ధన్ రెడ్డి,సూర్యాపేట డిఎస్పి జి.రవి,కోదాడ డిఎస్పి, తుంగతుర్తి సీఐ డీ శ్రీను, తిరుమలగిరి సూర్యాపేట నాగారం సిఐలు స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్,మద్దిరాల, తుంగతుర్తి,తిరుమలగిరి, నాగారం ఎస్సైలు, ప్రత్యేక బలగాలు,సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సంబరాలలో మణుగూరు

# కాంగ్రెస్ శ్రేణులు

**మణుగూరు, విశాలభారతి:**
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అటవీ అభివృద్ధి చైర్మన్ పోదెం వీరయ్య ఆదేశాలమేరకు మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మంగళవారం నాడు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బీసీ కులఘనన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటి సారిగా కుల ఘనన నిర్వహించి అసెంబ్లీ లో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. సి ఏం రేవంతరెడ్డి చిత్రపటానికి బి సి నాయకుల తో కలిసి పాలాభిషేకం నిర్వహించి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, మండల మహిళ అధ్యక్షురాలు సౌజన్య,జిల్లా కార్యదర్శి కనకలక్ష్మి,మండల నాయకులు పాలమూరు రాజు మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను

# తనిఖీ చేసిన సీఐ మహేందర్ రెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**
రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభమైయ్యాయి, పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా ఇంటర్ బోర్డు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసింది. మంగళవారం నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లో ఉన్న ఇంటర్ పరీక్షల కేంద్రాలను, సీఐ మహేందర్ రెడ్డి దేవరుప్పుల ఎస్సై ఊర.సృజన్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా,పరీక్ష కేంద్రాల వద్ద గుంపులుగా ,అల్లర్లు జరగకుండా పటిష్టంగా పోలీస్ బందోబస్తు నడుమ జరుగుతున్న పరీక్ష కేంద్రాలను, సీఐ మహేందర్ రెడ్డి తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ కి వస్తున్న పిటిషన్ పై విచారణ, ప్రాథమిక పోలీసింగ్ గురించి సీఐ మహేందర్ రెడ్డి సిబ్బందికి వివరించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో

# ఆమోదించడం సంతోషం

- **బహుజన్ సమాజ్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు కారం చిరంజీవి**



**వాజేడు, విశాలభారతి:**
బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించి బిల్లు పాస్ చేయడం సంతోషకరమని బహుజన్ సమాజ్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు, కారం చిరంజీవి అన్నారు. బహుజనులను విస్మరిస్తే ఏ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉండదనీ తెలంగాణ రాష్ట్రంలో బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీలు చైతన్యవంతం అయ్యారని అసెంబ్లీలో బీసీ బిల్లు పాస్ చేయాల్సిన అనివార్యత అన్ని పార్టీలకు వచ్చిందనీ తెలంగాణ రాష్ట్రంలోని బీసీల చైతన్యం వల్లనే అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం అయ్యింది రాజ్యాధికారంలో బీసీలకు సమాన వాటా ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందనీ అన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదానికి చట్ట సాధనకు బిఎస్పి కృషిచేస్తుందనీ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఐక్యమై బీఎస్పీకి అధికారం ఇచ్చినప్పుడే బహుజన రాజ్యం స్థాపించబడుతుందనీ బహుజన రాజ్య స్థాపన ద్వారానే సామాజిక న్యాయం సాధ్యపడుతుందనీ అన్నారు.

# బీసీ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- **మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలభిషేక కార్యక్రమం**

**నర్సింహులు పేట, విశాలభారతి:**
అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చర్చ జరిపి 42 శాతం ఆమోదం తెలిపిన అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ దోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ



చంద్రనాయక్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ చౌరస్తాలో కార్యకర్తలతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనుకుల రమేష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారు మేము బాధ్యతలు చేపట్టన అతి కొద్ది రోజుల్లోనే 2024 ఫిబ్రవరి 4 బిసి కులగ ణన ప్రక్రియను మొదలుపెట్టి అభివృద్ధి రోజుల్లోనే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని బీసీ కులగణన పాల్గొన్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, గ్రామ కార్యదర్శి దోమల యాదగిరి, జిల్లా యువజన నాయకుడు చెర్ర సతీష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ దోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, మండల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, మండల యూత్ ఉపాధ్యక్షులు నాగబల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
19.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు

**ఎల్బీనగర్, విశాలభారతి :**



ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎల్బీ నగర్ పీఎస్ ముందు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేశారు. సుధీర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కన్నీళ్లు పెట్టుకున్నారు. సుధీర్ రెడ్డిపై డీసీపీ, ఏసీపీ, సీఐలకు ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ శ్రేణులు. దీంతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులుకాంగ్రెస్ నేత మధుయాష్కీకి హస్తినాపురం కార్పొరేటర్ కు హనీమూన్ నడుస్తుందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మన్సూరాబాద్, చంపాపేట్ కార్పొరేటర్ లపై కామెంట్స్ చేస్తూనే హస్తినాపురం కార్పొరేటర్ తో మధుయాష్కికి హనీమూన్ నడుస్తోంది అంటూ సుధీర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు .ఈ క్రమంలో సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ కి ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**



హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై ఎల్బీనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద కి ఫిర్యాదు చేస్తున్న సుజాత నాయక్,కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర రెడ్డి, బొంతు శ్రీదేవి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వరలక్ష్మి,మహాలక్ష్మి, ఉన్నారు.

# ఫ్యూచర్ సిటీకి మా భూములు ఇవ్వం

- వ్యవసాయమే మా కుటుంబ పోషణ
- ఫ్యూచర్ సిటీ పేరుతో భూములు లాక్కుంటే సహించేది లేదు
- ఎంతటికైనా తెగిస్తాం.. భూములు మాత్రం ఇవ్వం
- మొండి గౌరెల్లి గ్రామ రైతుల ఆవేదన

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**



ఎన్నో ఏండ్ల నుంచి భూమిని నమ్ముకుని సాగుచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నమని అలాంటి పచ్చని పంట పొలాలను ఫ్యూచర్‌సిటి పేరుతో లాక్కోవాలని చూస్తే సహించేది లేదని యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామ రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగౌరెల్లి గ్రామంలో భూసేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైతులు ఇబ్రహీంపట్నంలోని ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డికి వినతిపత్రం అందజేశారు.సందర్భంగా మాజీ సర్పంచ్ బండిమీది కృష్ణతో పాటు బీజేపీ యాచారం మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ తో పాటుగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ప్రాణాలు అయినా ఇస్తాం.. కాని, మా తాతలు, తండ్రుల కాలం నుంచి సాగుచేసుకుంటూ... మా కుటుంబాలు జీవిస్తున్న మా భూములను మాత్రం ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. పేదరైతుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కంపెనీల పేరుతో తీసుకోవటం తీవ్ర అన్యాయమని మండిపడ్డారు. ముఖ్యంగా గ్రామంలో భూముల కోసం ఎవరు వచ్చినా తరిమికొడతామని హెచ్చరించారు. రాజకీయాలకతీతంగా గ్రామస్తులమంతా ఉధ్యమాన్ని ఉదృతం చేస్తామని కలెక్టర్ కార్యాలయం, సెక్రెటరియేట్ లను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్‌సిటి కోసం గ్రామంలో 821 ఎకరాల భూములను సేకరిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేసిందని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పచ్చని పంటలు సాగుచేసుకునే మా పొలాలను పరిశ్రమల పేరుతో లాక్కోవటం సరైన పద్ధతి కాదన్నారు. మా గ్రామాన్ని భవిష్యత్తు ఫ్యూచర్‌సిటిలో కలపాలని వినతిపత్రాలు ఇస్తే... గ్రామంలో ఉన్న రైతుల భూములను లాక్కునేందుకు రేవంత్ సర్కారు ప్రయత్నాలు చేస్తుందని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మొండి గౌరెల్లి గ్రామస్తులు,రైతులు,వివిధ పార్టీల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో

- పాల్గొన్న తెలంగాణ పిడి , పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశిందర్ రావు చేతుల మీదుగా తెలంగాణ పిడి , పీఈటి అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుశిందర్ రావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందేలా చూడాలన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ పిడి, పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ ,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దేవదాస్ ,రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు రామచంద్రుడు , వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్లా , ప్రధాన కార్యదర్శి బసవరాజు , ఉపాధ్యక్షురాలు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



30 రోజుల్లో 30 పడకల ఆసుపత్రి కేటాయించకపోతే

# మంత్రి క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తాం

- మండల బిజెపి నాయకుల అల్టిమేటం
- ముల్కనూర్ కేంద్రంగా 30 పడకల ఆసుపత్రిని కేటాయించండి

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 30 రోజుల్లో 30 పడకల హాస్పటల్ కేటాయించకపోతే హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ను ముట్టడిస్తామని మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, జిల్లా నాయకులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల బిజెపి ఆధ్వర్యంలో ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ముల్కనూరుకు మూడు మండలాలు అక్కన్నపేట్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు రవాణా సౌకర్యం కలిగివున్నదని, ఈ ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్ ను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, గండు సారయ్య, గుండెల్లి సదానందం, తీగల రాజు, దొంగల వేణు, లక్కిరెడ్డి మల్లారెడ్డి, దొంగల రాణా ప్రతాప్, బొజ్జపురి పృథ్వీరాజ్, బైరి సదానందం, సిద్ధమళ్ళ రమేష్, పోడేటి బిక్షపతి, ప్రదీప్ రెడ్డి, రాంనగర్ శ్రీకాంత్, సాయి యాదవ్, సోప్పరి నవీన్, అలుగు భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్, మంత్రి పొన్నంకు క్షీరాభిషేకం

- బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

శాసనసభలో బీసీలకు 42%, 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. 15% రిజర్వేషన్లను గ్రూపుల వారీగా పంచినట్లు, రిజర్వేషన్లు కల్పించినందుకు స్వాగతిస్తూ, భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, గనవేన కొమురయ్య, గజ్జల రమేష్, పొన్నాల మురళి, డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి, బొల్లంపల్లి రమేష్, జైపాల్ రెడ్డి, హరికృష్ణ, పూర్ణచందర్, గుడికందుల రాజు, ప్రశాంత్, వల్లపు మహేందర్, రంగు మణిదీప్, అరవింద్ గౌడ్, వేణు, అరవింద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీతంకు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ గ్రాంటు

- ప్రవాహ అస్థిరతలను అధ్యయనం చేయనున్న గీతం సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ రెజా

**పటాన్ చెరు,విశాలభారతి**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదుకు మరో ప్రతిష్ఠాత్మక పరిశోధనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సంస్థ మంజూరు చేసింది. భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం (డీఎస్టీ)లోని అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజాకు ప్రతిష్ఠాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. 'తిరిగే వక్ర మైక్రో పైపులలో ప్రవాహ అస్థిరతల అధ్యయనం' పేరిట చేపట్టే ఈ ప్రాజెక్టు, అధునాతన సంఖ్యా, విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి మైక్రోడొమైన్ లలో ద్రవ ప్రవాహ ప్రవర్తనను మూడేళ్ల కాల పరిమితితో పరిశోధించడానికి ఉద్దేశించినదని తెలిపారు. మైక్రోఫ్లూయిడిక్స్, సంబంధిత రంగాలలో కీలకమైన అనువర్తనాలను కలిగి ఉన్న ప్రవాహ అస్థిరతలపై చేపట్టే ఈ పరిశోధన, దీనిపై లోతైన అవగాహనను అందిస్తుందని అభిలషిస్తున్నామన్నారు. ఈ పరిశోధనలో డాక్టర్ రెజాకు సహాయకారికి ఉండేందుకు జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) అవసరమని తెలిపారు. ఎంటెక్ లేదా ఎమ్మెస్సీ (గణితం) ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై, గేట్ లేదా నెట్ అర్హతతో పాటు మ్యాట్ ల్యాబ్ ప్రోగ్రామింగ్ లో ప్రావీణ్యం ఉన్న 32 ఏళ్ల వయస్సు లోపు వారు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులు, మహిళలకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది) దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జేఆర్ఎఫ్ గా ఎన్నికైన వారికి నెలవారీ రూ.37 వేల భత్యంతో పాటు ఇంటి అద్దె అలవెన్సు కూడా ఇస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు డాక్టర్ రెజా 78730 49059ను సంప్రదించాలని, లేదా mreza@gitam.edu or motaharreza90@gmail.com కు ఈమెయిల్ దరఖాస్తు చేయాలని సూచించారు.ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించిన డాక్టర్ రెజాను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలువురు డైరెక్టర్లు, విభాగాధిపతులు అభినందించి, నిర్ణీత కాల వ్యవధిలోగా దీనిని విజయవంతంగా పూర్తిచేయమని ప్రోత్సహించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు, శాస్త్ర సాంకేతిక రంగంలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో గీతం నిబద్ధతను తేటతెల్లం చేస్తోందన్నారు.

ఎల్ ఆర్ఎస్ ఆన్లైన్ సమస్యలను

# ప్రభుత్వం పరిష్కరించాలి

- చివరి తేదీని మరో మూడు నెలలు పొడిగించాలి.
- రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

**సూర్యాపేట,విశాలభారతి:**

ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం తెచ్చిన ఆన్లైన్ లో సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేందుకు మున్సిపాలిటీ కార్యాలయాలకు వెళ్తే పేమెంట్ చేసిన ఆన్లైన్లో ప్రాసెస్ అని చూపుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. అధికారులను అడిగితే సర్వర్ ప్రాబ్లం మూలంగా సమస్యలు తలెత్తుతున్నాయని చెప్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎల్ ఆర్ ఎస్ చేసుకుంటేనే రిజిస్ట్రేషన్ అవుతుందని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అధికారులు చెబుతుండగా ఎల్ ఆర్ ఎస్ ఫీజు చెల్లించినప్పటికీ ఆన్లైన్లో మాత్రం అండ ర్ ప్రాసెస్ అని సైట్ లో చూపుతుందన్నారు. ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ కు ప్రభుత్వం చివరి తేదీగా ప్రకటించిందని కానీ చివరి తేదీని మరో మూడు నెలల పాటు పొడగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2020 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లకు కూడా ఎల్ ఆర్ ఎస్ చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సిబ్బందిని పెంచడంతోపాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు ,జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్,పట్టేటికిరణ్, పట్టణ గౌరవ సలహాదరుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, అయితే గాని మల్లయ్య గౌడ్,ఆకుల మారయ్య గౌడ్, సారగాండ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వేణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రైతు బజార్ ఎస్టేట్ అధికారిణి అరునిమ..

**సూర్యాపేట,విశాలభారతి:**

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమతులైన కొప్పుల వేణా రెడ్డి ని రైతు బజార్ ఎస్టేట్ అధికారిణి మారబోయిన అరునిమ.. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణా రెడ్డి రైతు బజార్ స్థితి గతుల గురించి వాకబు చేసారు. గౌరవ దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తులో సూర్యాపేట పరిసర మండలాలలో కూరగాయలు పండిస్తున్న గిరిజన మరియు గిరిజనేతర రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధముగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రైతు బజార్ ల ద్వారా రైతులకు అందాల్సిన సౌకర్యల గురించి గౌరవ దామోదర్ రెడ్డి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.కూరగాయల రైతులకు మరియు వినియోగదారులకు వారదిగా ఉన్న రైతు బజార్ ల సదుద్దేశం గురించి గౌరవ సర్వోత్తంరెడ్డి గారు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు దంతాల వీరయ్య,భిక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**తొర్రూర్, విశాలభారతి:**



సోమవారం రాత్రి అక్రమంగా 18 క్వింటాల పిడిఎస్ బియ్యం తరలిస్తున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా ఎస్సై జి ఉపేందర్ కథనం మేరకు సోమవారం రాత్రి 9 గంటలకు వెలికట్ట సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఏపీ 07 9495 లారీ వరంగల్ వెళ్తున్న క్రమంలో పక్క సమాచారం మేరకు ఆపి తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 18 టన్నుల బియ్యన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని దాని విలువ నాలుగు లక్షల 50 వేలు ఉంటుందని, ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. అనంతరం వారు లారీ డ్రైవర్ అరుణ్ కుమార్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# సినిమా

బుధవారం,
19.03.2025
హైదరాబాద్

7

cinema updates


వరుస సినిమాలతో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ప్రస్తుతం చాలా బిజిగా ఉన్నాడు. మొన్న సంక్రాంతికి గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన తమన్ నుంచి తర్వాత రాజా సాబ్ మూవీ రానుంది. రీసెంట్ గా తమన్ ఓ ఇంగ్లీష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మజిలీ మూవీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శివ నిర్వాణ దర్శకత్వంలో నాగ చైతన్య, సమంత జంటగా నటించిన మజిలీ సినిమాకు గోపీ సుందర్ సాంగ్స్ ఇవ్వగా, తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథ శివ తనకు చెప్పాడని, తర్వాత సమంత ఫోన్ చేసి చైతూతో పెళ్లి అయ్యాక మా కాంబినేషన్ లో వస్తున్న మొదటి సినిమా అని, ఇది కచ్చితంగా హిట్ అవ్వాలని, మీరే దీనికి మ్యూజిక్ చేయాలి, నేను, చైతూ మీ దగ్గరకు రావాలనుకుంటున్నామని చెప్పిందని అన్నాడు. దానికి తాను మీరు వచ్చే పన్లేదని, నన్ను నమ్మి కాల్ చేశారు కాబట్టి నేను చేస్తానని చెప్పానన్నాడు. అయితే తనకు మార్చి 23న సినిమా వచ్చిందట, ఏప్రిల్ 5న రిలీజ్ డేట్ అప్పటికే లాక్ అయిపోయింది. బీజీఎంకు తనకు ఎంతలేదన్నా 10 రోజులు పడుతుందని చెప్పాడట తమన్. వెంటనే సమంత ఫోన్ చేసి తక్కువ టైమే ఉందని అడిగిందని తమన్ అన్నాడు. సాంగ్స్ తాను చేయకపోవడం వల్ల బీజీఎం ఎలా ఇవ్వాలని ఎంతో ఆలోచించి, సాంగ్స్ ను చాలా సార్లు లూప్ లో విని ఆ మ్యూజిక్ మోడ్ లోకి వెళ్లి పని చేశానని, మొత్తం 90 మంది ఆర్కెస్ట్రాతో అన్నపూర్ణ స్టూడియోస్ లోని అన్ని రూమ్స్ ను తీసుకుని వర్క్ చేశానని, మార్చి 23 తనకు సినిమా ఇస్తే 30న ఫైనల్ బీజీఎం ఇచ్చానని, రెండు రోజుల్లో మూవీ మొత్తాన్ని మిక్స్ చేసి ఏప్రిల్ 1న ఫుల్ అవుట్‌పుట్ ఇచ్చినట్టు తమన్ తెలిపాడు. ఏప్రిల్ 5న రిలీజైన మజిలీ బీజీఎంకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చిందని, మజిలీకి తాను వారం రోజుల్లో మొత్తం వర్క్ ను పూర్తి చేశానని, ఆ వారం రోజుల పాటూ అన్ని పనుల్ని పక్కన పెట్టి మరీ దాని మీదే వర్క్ చేసినట్టు తమన్ తెలిపాడు. మజిలీ తనకు మ్యాజిక్ లాంటి ఫీల్ ను కలిగించిందని చెప్పిన తమన్ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి.

## సమంత కోసమే ఆ మూవీ





అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది షాలినీ పాండే. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ ను అందుకున్న షాలినీ, ఆ తర్వాత పలు అవకాశాలను అందుకుని తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. తాజాగా షాలినీ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది.అర్జున్ రెడ్డి సినిమాలో ప్రీతి పాత్ర తో ప్రతీ ఒక్కరినీ మెప్పించింది షాలినీ. అయితే అర్జున్ రెడ్డి రిలీజ్ టైమ్ లో ఆ సినిమాలోని హీరో హీరోయిన్ల పాత్రలను కొందరు కామెంట్ చేశారు. హీరోయిన్ క్యారెక్టర్ చాలా వీక్ గా ఉందని అన్నారు. తాజాగా షాలినీకి ఈ విషయమై ఓ ప్రశ్న ఎదురైంది. ప్రీతి తరహా పాత్ర ఇప్పుడొస్తే యాక్సెప్ట్ చేస్తారా అని అడిగారు. ఆ ప్రశ్నకు షాలినీ ఆసక్తికర సమాధానమిచ్చింది. ప్రీతి పాత్రను తను కెరీర్ స్టార్టింగ్ లో చేశానని, ఇప్పుడు దాని గురించి ఆలోచిస్తే ఎంతో ఇన్నోసెంట్ గా అనిపిస్తుందని, సినిమాలో తన క్యారెక్టర్ ను మరింత బలంగా చేయొచ్చమో అనిపిస్తుందని ఇప్పుడు అలాంటి పాత్ర వస్తే నో చెప్పను కానీ ఆ పాత్రపై మరింత అవగాహన పెంచుకుని నటిస్తానంటోంది షాలినీ. అప్పుడు యాక్టింగ్ కొత్త కాబట్టి ప్రీతి పాత్రను గొప్పగా చేయలేకపోయానని, ప్రస్తుతం నటనలో పరిణీతి చెందాను కాబట్టి ఆ పాత్రను మరింత మెచ్యూర్డ్ గా చేయగలనని చెప్తోన్న షాలినీ, ఇప్పుడలాంటి క్యారెక్టర్ వస్తే డైరెక్టర్ తో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకుని ఆ పాత్రలో నటిస్తానంటోంది. డబ్బా కార్టెల్ సిరీస్‌లో ఎంతో బలమైన మహిళ పాత్రలో కనిపించిన షాలినీ అందులో రాజీ అనే పాత్రలో నటించింది. క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సిరీస్ లో జ్యోతిక, షబానా అజ్మీ కీలక పాత్రల్లో నటించగా, ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది.

## అలాంటి పాత్ర చేస్తా

## తమన్నాకి ఆ బాధ లేదా



మిల్కీ బ్యూటీ తమన్నా ఇటీవల బ్రేకప్ వార్తలతో ఎక్కువగా మీడియాలో నిలిచిన విషయం తెల్సిందే. దాదాపు రెండేళ్ల పాటు నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న తమన్నా ఇటీవల విడిపోయిందనే వార్తలు వస్తున్నాయి. వివాహం విషయంలో ఇద్దరి మధ్య భిన్న అభిప్రాయాల కారణంగా విడిపోయారు అనే వార్తలు వచ్చాయి. అసలు విషయం ఏంటి అనేది ఆ ఇద్దరిలో ఏ ఒక్కరూ క్లారిటీ ఇవ్వలేదు. మొత్తానికి ఇద్దరూ మొన్నటి వరకు ప్రేమలో ఉన్న విషయం నిజం, ఇటీవల బ్రేకప్ అయిన మాట వాస్తవం అంటూ జాతీయ మీడియాలోనూ ప్రముఖంగా కథనాలు వస్తున్నాయి. సెలబ్రెటీ లైఫ్ స్టైల్‌ను గమనించే పలువురు మీడియా వారు సైతం తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్‌ను దృవీకరించారు. బ్రేకప్ వార్తలపై తమన్నా, విజయ్ వర్మలు స్పందించలేదు. ప్రస్తుతం ఇద్దరి సన్నిహితులు వీరిని మళ్లీ కలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే వార్తలు సైతం వస్తున్నాయి. ఇటీవల ఒక సెలబ్రిటీ నిర్వహించిన హోలీ వేడుకలో విడి విడిగా హాజరు అయ్యారు. ఇద్దరి మధ్య మొహం మొహం చూపించుకోలేనంత గొడవలు జరగలేదని, కనుక ప్యాచప్‌కి అవకాశం ఉందని కొందరు అంటున్నారు. ఇదే సమయంలో తమన్నా ఏమాత్రం బాధ లేకుండా వరుసగా కొత్త ప్రాజెక్ట్‌లకు ఓకే చెబుతూ వస్తోంది. సాధారణంగా బ్రేకప్ కారణంగా హీరోయిన్స్ కాస్త డిప్రెషన్‌కి గురి అవుతారు. కనీసం ఆరు నెలల పాటు కొత్త ప్రాజెక్ట్‌లపై ఆసక్తి చూపించరని టాక్ ఉంది. కానీ తమన్నా మాత్రం ఇటీవల కొత్త ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్‌తో కొత్త సినిమాకు తమన్నా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. తమన్నా ఇప్పటికే పలు హిందీ సినిమాల్లో నటించింది. హీరోయిన్‌గా మరింత కాలం కొనసాగడం కోసం తమన్నా ప్రయత్నాలు చేస్తుంది. అందుకే వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కమిట్ అవుతూ వస్తోంది. అజయ్ దేవగన్ సినిమాకు ఇటీవలే ఓకే చెప్పింది. బ్రేకప్ అయి కొన్ని వారాలు కూడా కాకుండానే కొత్త సినిమాకు ఓకే చెప్పిన తమన్నా అందరినీ ఆశ్చర్యపరిచింది. బ్రేకప్ బాధ పెద్దగా మనసులో పెట్టుకోకుండా తమన్నా నార్మల్‌గానే తన కెరీర్‌లో ముందుకు వెళ్తుంది. పైగా బ్రేకప్ తర్వాత కెరీర్ విషయంలో మరింత సీరియస్‌గా తమన్నా ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగులో తమన్నా ప్రస్తుతం ఓదెల 2 సినిమాలో నటిస్తోంది. గత సంవత్సరం పలు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తమన్నా ఈ సారి మాత్రం ఓదెల 2 మాత్రమే ఇప్పటి వరకు చేస్తుంది. ఇటీవల అజయ్ దేవగన్ సినిమాకు కమిట్ అయింది. మరో వైపు వెబ్ సిరీస్ కి సంబంధించిన చర్చలు సైతం జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి విజయ్ వర్మ తో బ్రేకప్ విషయంలో తమన్నా తెగ ఇబ్బంది పడి పోకుండా కెరీర్ పరంగా సాఫీగా ముందుకు సాగాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. కొందరు బ్రేకప్ కావడంతో డిప్రెషన్‌లోకి వెళ్లి కెరీర్‌ను నాశనం చేసుకుంటారు. కానీ తమన్నా మాత్రం అలా చేయకుండా మెచ్యూర్డ్‌గా ఆలోచిస్తుందని ఆమె సన్నిహితులు అభినందిస్తూ సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.